జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

మంగళవారం 17 మార్చి 2026 పేజీలు : 14




2 లో..

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని సీపీఐ నిరసన



## దివ్యాంగులు, వృద్ధులకు ప్రతి నెల చివరి శనివారం ప్రత్యేక ప్రజావాణి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

ఇక పై దివ్యాంగులు, వృద్ధులకు ప్రతి నెల చివరి శనివారం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.

వార్త 2లో

### మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా

# బలోపేతం కావాలి

జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ పిలుపు

ఇందిరా మహిళా శక్తి పథకం కింద నల్గొండ కార్పొరేషన్ లో 56 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

నల్గొండ మార్చి 16(ప్రజా జ్యోతి ప్రతినిధి): సోమవారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ మరియు తెలంగాణ మైనారిటీస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, మేయర్ ల చేతుల మీదుగా ఇందిరా మహిళా శక్తి పథకం కింద 40 రోజులపాటు కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 56 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ ...మిగతా 2లో





2 లో..

## బ్రాహ్మణులపై ఎమ్మెల్యే మందుల సామెల్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

### బాధితులకు సత్వర న్యాయం

# జరిగేలా చూడాలి

8 లో..

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



మతసామరస్యానికి మారుపేరుగా నిలిచిన నల్గొండ జిల్లాలో మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.



### మతసామరస్యానికి మారుపేరుగా

# నిలిచిన నల్గొండ జిల్లా

మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి గతం నుండి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

క్లాక్ టవర్ వద్ద ఉన్న మదీనా మసీదులో ముస్లిం మైనార్టీ సోదరులకు దావత్ -ఏ- ఇఫ్తార్ ను ఏర్పాటు

6 లో..

# పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని సీపీఐ నిరసన

**నాంపల్లి, మార్చి,16(ప్రజా జ్యోతి):**

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా సోమవారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజయ్య చారి హాజరై మాట్లాడారు. కట్టెల పొయ్యి వద్దు- గ్యాస్ పొయ్యి వాడమని చెప్పిన ప్రభుత్వం,ఇప్పుడు గ్యాస్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తుందని మండిపడ్డారు. దేశ వ్యాప్తంగా పెరిగిన గ్యాస్ ధరలు, తగ్గిన గ్యాస్ సరఫరాతో ప్రజలు సతమతమవుతున్నారు. ఇందుకు మోదీ సర్కార్ విధాన వైఫల్యాలే కారణం. ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్, డిజిల్, గ్యాస్ కొరత తీవ్రమైంది. ఫలితంగా భారతదేశంలో గృహ అవసరాల గ్యాస్ ధరలు 60కి పెరిగాయి. మన దేశంలో పెట్రోలు, గ్యాస్ ధరలకు కొరత లేదని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇస్తున్న ప్రకటనలు అబద్ధమని బయట పరిస్థితి చూస్తే తేలిపోతుంది. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ గిరి రమ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి కృష్ణ, మండల కార్యవర్గ సభ్యులు ఊరుపాక వెంకటయ్య, కోరే సత్తయ్య, గిరి స్వామి, ఋషిపాక యాదయ్య, ఉప సర్పంచ్ కానుగుల మహేష్, పాల్గొన్నారు.

# బ్రాహ్మణులపై ఎమ్మెల్యే మందుల సామెల్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

## సంజయ్ దాస్ గౌడ్

**చిట్యాల మార్చి 16(ప్రజా జ్యోతి ప్రతినిధి)**



: బ్రాహ్మణులపై చేసిన అనుచిత మరియు అవమానకర వ్యాఖ్యలకు తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఉద్యమ నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్ తెలిపారు. సమాజంలో శాంతి, సౌహార్దతను కాపాడాల్సిన బాధ్యత ఉన్న నాయకులు లేదా ప్రజాప్రతినిధులు ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం చాలా దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. బ్రాహ్మణులు దేశ సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాంటి సమాజాన్ని అవమానించే విధంగా మాట్లాడటం సమాజంలో విభేదాలు పెంచే ప్రమాదం ఉందని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతి వర్గాన్ని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని బ్రాహ్మణ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని కూనూరు సంజయ్ దాస్ గౌడ్ డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఎవ్వరూ కూడా ఏ వర్గాన్ని అవమానించే విధంగా మాట్లాడకూడదని హితవు పలికారు.

# దివ్యాంగులు, వృద్ధులకు ప్రతి నెల చివరి శనివారం ప్రత్యేక ప్రజావాణి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ మార్చి 16(ప్రజా జ్యోతి ప్రతినిధి):**





ఇక పై దివ్యాంగులు, వృద్ధులకు ప్రతి నెల చివరి శనివారం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. ఈనెల 28 నుండి ఈ ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజల వద్ద నుండి పీర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ తర్వాత జిల్లా అధికారులతో వివిధ అంశాల పై జిల్లా అధికారులతో సమీక్షించారు. అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ముందుకు వెళ్లాలని, ఈ వారంలో సామూహిక ఇందిరమ్మ గృహప్రవేశాలకు చర్యలు తీసుకోవాలని, ఉపాధి హామీ పథకం కింద ఇంకా మొదలు పెట్టని పనులపై నివేదిక సమర్పించాలని, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లు రెగ్యులర్గా తనిఖీలు నిర్వహించి నివేదిక సమర్పించాలని, పదవ తరగతి పరీక్షలు సవ్యంగా జరిగేలా మండల ప్రత్యేక అధికారులు చూడాలన్నారు. రంజాన్ నేపథ్యంలో ప్రభుత్వం తరఫున రంజాన్ తోఫాల పంపిణీ, ఇఫ్తార్ ఏర్పాటుకు సంబందిత శాసనసభ్యుల సమ్మతి తో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ నెల 22, 23 తర్వాత రబీ ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నందున మిల్లుల టాగింగ్, గ్రామ పంచాయతీల వారీగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాలను మరోసారి పరిశీలించి ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇరాన్- ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో డొమెస్టిక్ ఎల్పిజి గ్యాస్ కొరత లేకున్నప్పటికీ ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని, అయితే రెడ్కో తరఫున ప్రత్యామ్నాయ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ప్రస్తుతం డొమెస్టిక్ సిలిండర్లు 21 రోజుల నుంచి 45 రోజుల్లోపు సరఫరా చేయడం జరుగుతున్నదని, బ్లాక్ మార్కెటింగ్ చేయడం, డొమెస్టిక్ సిలిండర్లు వాణిజ్య పరంగా వినియోగించడం నేరమని, హాస్టల్లు, పాఠశాలల్లో ఎల్పిజి గ్యాస్ ఇబ్బంది రాకుండా చూసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. జనవరి, ఫిబ్రవరి మాసాలలో మండల ప్రత్యేక అధికారులు హాస్టళ్ల తనిఖీ సందర్భంగా గుర్తించిన అంశాలన్నింటిని నివేదిక సమర్పించాలన్నారు. ప్రజాపాలన - ప్రగతిప్రాణాలిక అమలులో భాగంగా ఈనెల 6 నుండి 15 వరకు పరిశుభ్రత, ఫైళ్ల పరిష్కారం చేయడం జరిగిందని, ఇందుకు సంబంధించి జిల్లా అధికారులందరూ వివరాలను స్ప్రెడ్ సీట్లో నివేదిక సమర్పించాలన్నారు. ఏప్రిల్ 2 న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక గ్రామసభ నిర్వహించనున్న దృష్ట్యా ప్రతి అధికారి వారి శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి గ్రామపంచాయతీ వారిగా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలను ఎంపీడీవోలకు నివేదికలను సమర్పించాలని, ఈ నివేదికలను గ్రామసభలలో చదివి వినిపించాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు బయో మైనింగుకు చర్యలు తీసుకోవాలని, బయో మైనింగ్ కింద పనులు ప్రారంభించేందుకు ఇది వరకే ఏజెన్సీలను నిర్ణయించడం జరిగిందని, ఏజెన్సీలకు అవసరమైన స్థలం, నీరు, ఇతర సదుపాయాలను ఈ వారంలోగా కల్పించాలన్నారు.

నగర అభివృద్ధికి గతంలో ప్రభుత్వం ప్రతి మున్సిపాలిటీ 15 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఇందుకు సంబంధించి పనుల వారిగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. అన్ని శాఖల అధికారులు ఈ-వేస్ట్ కింద తీసివేసిన ఈ- వేస్ట్ వివరాలను, అలాగే ఫైల్ మేనేజ్మెంట్ కు సంబంధించి క్లోజ్ చేసిన ఫైళ్ల నివేదిక ఇవ్వాలన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, దేవరకొండ, చండూరు ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. కాగా ఈ సోమవారం రెవెన్యూకు 60 ఫిర్యాదులు, జిల్లా అధికారులకు 45 ఫిర్యాదులు వచ్చాయి.

# మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా బలోపేతం కావాలి

**జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ పిలుపు**

**ఇందిరా మహిళా శక్తి పథకం కింద నల్గొండ కార్పొరేషన్ లో 56 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ**

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో నల్గొండకు 1152 కుట్టుమిషన్లు వచ్చాయని, మొదటి విడతన 56 మందికి 100 శాతం సబ్సిడీతో ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. 10,000 రూపాయల విలువ గల కుట్టు మిషన్ తో పాటు, ఎలక్ట్రికల్ మిషన్ ను మహిళలకు పంపిణీ చేస్తున్నామని, తక్కినవి విడతలవారీగా పంపిణీ చేస్తామని తెలిపారు. కుట్టు మిషన్లు పొందిన మహిళలు వాటిని ఖాళీగా ఉంచకుండా పని చేసుకోవాలని, తద్వారా ఆదాయం వస్తుందని, ఇది కుటుంబాలకు ఉపయోగపడుతుందని కలెక్టర్ అన్నారు. సెట్విన్ ద్వారా కూడా



మహిళలకు బ్యూటిషన్, టైలరింగ్, వివిధ కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని, ఇందిరా మహిళ శక్తి కింద అనేక పథకాలు ఉన్నాయని, మైనార్టీ మహిళలు చదువుకుని, శిక్షణ పొంది ఈ ఆకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలు స్వయం సహాయక సంఘాలలో చేరితే ప్రభుత్వం ద్వారా రుణాలు వస్తాయని చెప్పారు. మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో కుట్టు మిషన్లు కావడం జరిగిందని, ఇందిరా మహిళా శక్తి కింద 40 రోజులపాటు శిక్షణ తీసుకొని మిషన్లు పొందిన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సెట్విన్ ద్వారా కుట్టుమిషన్లతోపాటు, ఇతర కోర్సులలో శిక్షణ ఇస్తున్నారని, వాటిని కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హఫీజ్ ఖాన్, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి విజయేందర్ రెడ్డి లు, కార్పొరేటర్లు మాట్లాడారు. కాగా కుట్టు మిషన్ శిక్షణ పొందిన లబ్ధిదారురాలు మాట్లాడుతూ 40 రోజులపాటు కుట్టు మిషన్ల పై శిక్షణ పొందడమే కాకుండా, తనకు కుట్టు మిషన్ ఇవ్వడం పట్ల చాలా సంతోషంగా ఉందని, ఇందుకు ఆమె ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ రవీందర్ రెడ్డి, కార్పొరేటర్లు, తదితరులు ఉన్నారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మేయర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ మహిళల అభివృద్ధికి పంపిణీ చేసిన కుట్టుమిషన్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# యుద్ధోన్మాదం నశించాలి ప్రపంచ శాంతి వర్ధిల్లాలియుద్ధం వద్దు శాంతి ముద్దు

## ప్రపంచ శాంతిని కాపాడదాం.. కోదాడలో విశ్రాంత ఉద్యోగుల నిరసన

**కోదాడ టౌన్,మార్చి16(ప్రజా జ్యోతి):**

ఇజ్రాయెల్, అమెరికా, ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని నిరసిస్తూ తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. పెన్షనర్ల భవన్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ బస్టాండ్ సెంటర్ వరకు సాగింది. అక్కడ ఉన్న గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావిళ్ళ సీతారామయ్య మాట్లాడుతూ యుద్ధం వల్ల ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెరగడమే కాకుండా, పెట్రోల్, గ్యాస్ కొరత ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచం వసుదైక కుటుంబంలా




వర్ధిల్లాలని, యుద్ధాన్ని ఆపి శాంతిని నెలకొల్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి రఘువర ప్రసాద్, ఆర్థిక కార్యదర్శి తమ్మనబోయిన వీరబాబు, అసోసియేట్ అధ్యక్షులు వి జానయ్య, ఉపాధ్యక్షులు గులాం ఎస్దాని, భ్రమరాంబ, హాజీనాయక్, భూపాల్ రెడ్డి, బాలేమియా, మణి రామ్, తదితర కార్యవర్గ సభ్యులు పెన్షనర్లు పాల్గొన్నారు.

# హామీల అమలులో ప్రభుత్వం విఫలం

## కోదాడ తహశీల్దార్ కార్యాలయం వద్ద బీజేపీ నిరసన



**కోదాడ టౌన్,మార్చి16 (ప్రజా జ్యోతి):**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ మండల అధ్యక్షులు గాదరి పుల్లారావు విమర్శించారు. సోమవారం కోదాడ తహశీల్దార్ కార్యాలయంలో ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ భృతి, రైతు భరోసా, కల్యాణ లక్ష్మి వంటి పథకాలు ఇప్పటికీ అర్హులకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన రెవెన్యూ సదస్సులతో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఆసరా పింఛన్లు, గృహ నిర్మాణ పథకం కింద ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నివాస, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం వల్ల విద్యార్థులు, యువత నష్టపోతున్నారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కోదాడ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్, నడిగూడెం మండల అధ్యక్షులు బండారు వీరబాబు, అనంతగిరి మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ఎడ్లపల్లి వెంకట నరసయ్య, జిల్లా కార్యదర్శి ఎరగాని కళావతి, ఎరగాని రాధాకృష్ణ, రెడ్డి బోయిన జ్ఞానేంద్ర, మేకల నాగరాజు, ఎడ్లపల్లి రామారావు, వనం నాగేశ్వరావు, ఒంగోలు పిచ్చయ్య, కనుమర్లపూడి శ్రీహరి, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమన్న కు ప్రత్యేక ధన్యవాదాలు .. సర్పంచ్ నీమా నాయక్



**పాలకవీడు, మర్చి 16(ప్రజా జ్యోతి ):**

సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం శూన్యం పహాడ్ గ్రామంలో భారీ నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులతో మంజూరైన రూ 20 లక్షల తో సీసీ రోడ్ నిర్మాణ పనులను సొమవారం రోజున సర్పంచుల మండల పౌరం అధ్యక్షులు రామవత్ నీమా నాయక్ స్థానిక నాయకులతో కలసి ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సపవత్ నాగు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కేశ్యా, మాజీ సర్పంచ్ బీక్య, మాజీ ఉప సర్పంచ్లు సపావత్ రాము, చీన, బంగ్య, వార్డు సభ్యులు దేశ్యా , రమేష్, మక్తీ, నీలా, సక్రు, చందు, చందర్ రావు, సీనియర్ నాయకులు కేష్య ,గ్రామ ఉప అధ్యక్షులు అబ్రహం, వాస్య , రతన్, మీత్య, బాలు , బొడ్క, నంద, కృష్ణ, శ్రీను, మాలు, కళ్యాణ్, ధ త్రు, చందర్ సింగ్,శంకర్ బాబు , మహేష్, పృథ్వి, శివ, హంక్య అఖిల్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముందు విఓఏల ధర్నా వేతనాలు పెంచాలని డిమాండ్

**మల్లేపల్లి , మార్చి 16, (ప్రజాజ్యోతి):**

రాష్ట్రవ్యాప్తంగా విఓఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విఓఏలు ఆందోళన చేపట్టారు. దీనిలో భాగంగా నల్గొండ జిల్లా కలెక్టరేట్ ముందు విఓఏలు భారీగా ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ఐకెపి విఓఏ ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు చేపట్టిన ఈ ఆందోళనలో భాగంగా బుధవారం విఓఏలు భారీ పాదయాత్రగా కలెక్టరేట్‌కు చేరుకుని అధికారులకు వినతిపత్రం అందజేశారు. వారి ప్రధాన డిమాండ్లలో విఓఏల జీతాన్ని నెలకు రూ. 26,000కు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మూడు నెలల పునరుద్ధరణ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. అలాగే రూ. 10 లక్షల సమూహ బీమా కల్పించడంతో పాటు స్మార్ట్‌ఫోన్లు లేదా ల్యాప్‌టాప్‌లు అందించాలని, ఆన్‌లైన్ పనిభారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. గత కొద్ది రోజులుగా నల్గొండలోని టిటిడి కళ్యాణ మండపం వద్ద విఓఏలు సమ్మె శిబిరం ఏర్పాటు చేసి నిరసన తెలుపుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో మహిళా సంఘాల అభివృద్ధి కోసం పని చేస్తున్న తమపై ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని, తక్కువ వేతనాలతో శ్రమ దోపిడీ జరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక సంఘం కార్యదర్శి ఎండి సలీం, విఓఏ జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు చిలుముల దుర్గయ్య, కార్యదర్శి టీ. సులోచన, జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు ఏ. వెంకన్న, జిల్లా సహాయక కార్యదర్శి రామావత్ రాజు, మంగతో పాటు వివిధ మండలాల విఓఏలు పాల్గొన్నారు.



# సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీస వేతనం ఇవ్వాలి

**కోదాడ , మార్చి16 (ప్రజా జ్యోతి):**

కేజీబీవీ, సమగ్ర శిక్ష, యూఆర్ఎస్ విభాగాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులకు కనీస బేసిక్ పే అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పి. శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కోదాడ రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద నిర్వహించిన నిరసనలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా రూ.




1,000 ఇంక్రిమెంట్ ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సమ్మె కాలపు 29 రోజుల వేతనాన్ని తక్షణమే చెల్లించాలన్నారు. అనంతరం ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. డిమాండ్లు నెరవేర్చకుంటే మార్చి 20న చలో అసెంబ్లీ నిర్వహిస్తామని హెచ్చరించారు. సిఐటియు నాయకులు ముత్యాలు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, మండల బాధ్యులు శ్రీరంగరాజు, విక్రమ్ రెడ్డి, ఆంజనేయులు, నరసింహారావు, గోపయ్య, సక్రు, బాలరాజు, సీనియర్ కార్యకర్తలు ఎం శ్రీనివాసరావు, ఏ బచ్చయ్య, సమగ్ర శిక్ష ఉద్యోగులు శ్రీను,ప్రమీల, హైమావతి, వెంకటరమణ, సుజాత,సీతారాం, సురేష్,కేజీబీవి ఉపాధ్యాయులు ఆసియా, జ్ఞాన మంజరి, నాగేంద్ర, పిటిఐ ఉపాధ్యాయులు మీర్జా, నాగేశ్వరరావు,అర్వపల్లి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని శుభ్రపరు చుటలో సిబ్బంది పాత్ర కీలకం సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

**భువనగిరి,రూరల్ 16**

(ప్రజాజ్యోతి)భువనగిరి మండలం,బిఎన్ తిమ్మాపురం గ్రామంలో సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి,ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి శానిటేషన్ పరికరాలు అందించి వారిని శాలువతో సన్మానించారు. ఈసందర్భంగా సర్పంచ్,మాట్లాడుతూ ప్రతి రోజు గ్రామాన్ని మన గ్రామ పరిసరాలను,డ్రైనేజీలను శుభ్రపరుస్తూ ప్రజలు ఆరోగ్య వంతంగా ఉండేందుకు సిబ్బంది,చేస్తున్న పాత్ర చాలా కీలకమైనది,వారు ప్రతిరోజు ఇంటింటికి తిరిగి చెత్త సేకరించడం,గ్రామంలో ఎలాంటి అవసరాలు ఉన్న మనకు సహాయసహకారాలు అందిస్తారని గ్రామప్రజలందరు సిబ్బందిని చిన్న చూపు చూడకుండా,వారికి సహకరించి తగిన గౌరవ మర్యాదలు ఇవ్వాలని కోరారు. అలాగే మన వంతు బాధ్యతగా మన ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకో వాలని, గ్రామ ప్రజలకు ఎలాంటి అవసరాలు ఉన్నా గ్రామ పంచాయతీ సిబ్బంది,ప్రతి రోజు మనకు అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# భారత సార్వభౌమత్వాన్ని అమెరికాకు తాకట్టు పెట్టిన మోడీ

## భారత్‌పై యుద్ధ ప్రభావం పడనీయనన్న 'విశ్వగురు' ఎక్కడ

## స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలతో భారత ఆర్థిక వ్యవస్థను కుదేలు

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్



**మోత్కూరు మార్చి 16 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు.
భారతదేశ సార్వభౌమత్వాన్ని అమెరికాకు తాకట్టు పెట్టి, ట్రంప్ మాటలకు తలొగ్గుతూ దేశ అలీన విదేశాంగ విధానాన్ని తుంగలో తొక్కారని ఆయన ఆరోపించారు. ట్రంప్ చేతిలో ప్రధాని మోడీ కీలుబొమ్మలా మారారని విమర్శించారు. భారత్‌పై యుద్ధ ప్రభావం పడనీయనని చెప్పిన 'విశ్వగురు' ప్రభుత్వం ఇప్పుడు ఎక్కడ ఉందని ప్రశ్నించారు. దేశంలోని అనేక నగరాల్లో ఎల్పీజీ గ్యాస్ కొరత కారణంగా హాస్టళ్లు, హోటళ్లు మూతపడుతున్నాయని అన్నారు. అమెరికా--ఇజ్రాయిల్ సంయుక్తంగా ఇరాన్‌పై చేస్తున్న విధ్వంసక యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలతో పాటు భారతదేశంలో కూడా సామాన్యులపై భారాలు పడుతున్నాయని పేర్కొన్నారు. ఎల్పీజీ గ్యాస్ సిలిండర్‌పై రూ.60, కమర్షియల్ సిలిండర్లపై రూ.115 పెంచి సామాన్యులపై భారం మోపారని ఆయన విమర్శించారు. గ్యాస్, చమురు కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజలను ఆదుకోవాల్సిన 'విశ్వగురు' ప్రభుత్వం కనిపించడం లేదని ప్రశ్నించారు. చౌకగా ముడి చమురు అందిస్తున్న రష్యా వద్ద కొనుగోలు చేయొద్దని అమెరికా ఆంక్షలకు తలొగ్గిన కేంద్ర ప్రభుత్వం, ఇరాన్ యుద్ధ నేపథ్యంలో 30 రోజులపాటు రష్యా వద్ద పెట్రోలు కొనుగోలుకు అవకాశం ఇస్తున్నట్లు ప్రకటించడం మోడీ ప్రభుత్వ అసమర్థతను చూపుతోందని అన్నారు. ఒకవైపు స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాల ద్వారా బహుళజాతి సంస్థలకు తలుపులు బార్లా తెరిచి దేశ సంపదను దోచుకునే పరిస్థితి తీసుకొస్తున్నారని విమర్శించారు. ఈ విధానాలతో భారత రైతాంగం, వ్యవసాయ రంగం తీవ్రంగా దెబ్బతింటుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ చర్యలను ముక్తకంఠంతో ఎదిరించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి, సామరస్యాలతో జీవించే మానవాళిని నాశనం చేసే యుద్ధాలకు వ్యతిరేకంగా మేధావులు, శాంతికాముకులు, ప్రజలు కలిసి స్వరం వినిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట్ నర్సు, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, చింతల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం పై రైతుల కు అవగాహన కార్యక్రమము



**పాలకవీడు, మర్చి 16(ప్రజా జ్యోతి ):**

పాలకీడు మండల రైతులకు సోమవారం రోజున ఉదయం 11 గంటలకు కోమటికుంట గ్రామపంచాయతీ కార్యాలయం నందు రైతు సోదరులకు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహజ వ్యవసాయం అనేది రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా ప్రకృతి సిద్ధమైన పద్ధతుల్లో స్థానిక వనరులతో ( గోవు ఆధారత) చేసే లాభదాయక సాగు విధానం సుభాష్ పాలేకర్ ప్రాచుర్యంలోకి తెచ్చిన ఈ విధానం నేల సారాన్ని పెంచి, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిని అందిస్తుందని కెవికె గడ్డిపల్లి సీనియర్ శాస్త్రవేత్త నరేష్ వివరించారు. అదేవిధంగా జీవామృతం, ఘనజీవామృతం నీమాస్త్రం, ఆచాధన(మల్చింగ్ ). వంటి తయారీ విధానాన్ని, వాటి యొక్క ప్రయోజనాలను వివరించడం జరిగింది. సహజ వ్యవసాయం వలన తక్కువ పెట్టుబడి, నాణ్యమైన ఆహారం, నీటి పొదుపు,నేల సంరక్షణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులకు పలు సలహాలు, సూచనలు అదేవిధంగా పంట మార్పిడి గురించి కూడా సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బి కళ్యాణ్ చక్రవర్తి మండల వ్యవసాయ అధికారి,ఇఫ్కో ఉమ్మడి జిల్లా మేనేజర్ వెంకటేశ్వర్లు, పి గోపి వ్యవసాయ విస్తరణ అధికారి, కోమటికుంట గ్రామపంచాయతీ సర్పంచ్ వి.సునీత, పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి, రైతులు పాల్గొనడం జరిగింది.

# అధిక ధరలను నియంత్రించాలంటూ సిపిఐ ఆందోళనలు



**మిర్యాలగూడ, మార్చి 16,( ప్రజాజ్యోతి ):**

ఇరాన్ అమెరికా యుద్ధం సాకుతో బిజెపి ప్రభుత్వం వైఫల్యంతో పెరిగిన గ్యాస్ చమురు ధరలను వ్యతిరేకిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం మిర్యాలగూడ పట్టణంతో పాటు పలు మండలాలలో సిపిఐ నిరసన కార్యక్రమం చేపట్టింది. పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ఆందోళనలో జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కాల రాసిందని ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి అధిక ధరలను పెంచి పెట్టుబడిదారీ వర్గమును పెంచి పోసేస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా పెంచిన ధరలను నియంత్రించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అంజనపెల్లి రామలింగం, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, మండల కమిటీ సభ్యులు ఎస్కే షమీం, గువ్వల మట్టయ్య, సాలె జగన్, అన్నపూరి నగేష్, పోలగాని వెంకటేష్, ఎర్ర ప్రమీల, కట్ట ఈదయ్య, నాగరాజు లక్ష్మమ్మ పద్మ కోటేష్ వెంకటేష్ గురువయ్య గోవింద నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులను సన్మానించిన సర్పంచ్ పల్లి సుజాత

పాలకీడు ,మార్చి16(ప్రజా జ్యోతి ):

గ్రామాలలో పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర అత్యంత కీలకమని పాలకీడు సర్పంచ్ పల్లి సుజాత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పాలకీడు గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం పారిశుధ్య కార్మికులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పల్లి సుజాత మాట్లాడుతూ గ్రామాలు,పరిశుభ్రంగా ఉండేందుకు పారిశుధ్య కార్మికులు నిరంతరం కష్టపడుతున్నారని చెప్పారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే నిజమైన సేవకులు పారిశుధ్య కార్మికులేనని కొనియాడారు. సమాజ ఆరోగ్యం, పరిశుభ్రత కోసం వారు చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో పారిశుధ్య కార్మికుల సేవలు మరింత కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మి సత్యం వార్డు మెంబెర్స్ జానీ, జ్యోతి, వెంకటయ్య, సునీత,రజిత, నాగమ్మ, కార్యదర్శి, రాజ్ కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వానరానికి అంత్యక్రియలు



నార్కట్ పల్లి, మార్చి 16 ( ప్రజా జ్యోతి ): పెరిక కొండారం నుండి ఊట్కూరు రోడ్డు మార్గంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని వానరం మృతి చెందింది. అటుగా ఆటోలో వెళుతున్న నార్కట్ పల్లి ఓ బి సి మోర్చా నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు మునుకుంట్ల గణేష్ వారి కుటుంబ సభ్యులతో కలిసి వానరానికి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆహారం కోసం రోడ్లపై సంచరించే మూగజీవాలను గమనిస్తూ వాహనాల నడపాలని, ఆయన కోరుతున్నారు.

# శంభు లింగేశ్వర స్వామికి విరాళం

**నార్కట్ పల్లి, మార్చి 16( ప్రజా జ్యోతి):**

శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి భక్తులు విరాళం అందించారు. సోమవారం చిన్న నారాయణపురం మూడు గుండ్లపై వెలసిన శంభు లింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి భక్తులు విరివిగా విరాళాలు అందజేస్తున్నారు. నార్కట్ పల్లికి చెందిన బాణాల సత్తిరెడ్డి, మాధవరెడ్డి, బాణాల భాస్కర్ రెడ్డి 50 వేల రూపాయలు విరాళాన్ని అందజేసినట్లు అర్చకులు భైరోజు సైదాచారి తెలిపారు.

# బండి సంజయ్ ని విమర్శించే అర్హత మందుల సామేల్ కు లేదు

**తుంగతుర్తి సర్పంచ్ మల్లెపాక సాయిబాబు**

**తుంగతుర్తి, మార్చి 16,(ప్రజా జ్యోతి):**



సామాన్య కార్యకర్త స్థాయి నుంచి దేశం కోసం ధర్మం కోసం పని చేస్తూ, కౌన్సిలర్ నుంచి కేంద్ర మంత్రి స్థాయి కి ఎదిగిన బండి సంజయ్ ని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ విమర్శించడం అవివేకం అని తుంగతుర్తి సర్పంచ్ మల్లెపాక సాయిబాబు అన్నారు. ఈ మేరకు సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సామెల్ ను విమర్శించారు.నీ ప్రవర్తన తో సొంత పార్టీ కార్యకర్తలే ఛీ కోరుతున్నారని అన్నారు.నీ పని తనం ఏంటో తిరుమలగిరి మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలతో తేలిపోయింది అని ఎద్దేవ చేశారు.నియోజకవర్గంలో అవినీతి, బంధు ప్రీతి పెరిగింది అని, పనికిమాలిన మాటలు పక్కన పెట్టి తుంగతుర్తి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు. కరీంనగర్ లో కవాతు చేస్తే కరీంనగర్ లో ఉన్న దళితులే బుద్ధి చెప్పి తగిన శాస్తి చేస్తారనీ హెచ్చరించారు.

# ఆలేరుమండలంలో స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కోసం క్రీడా పోటీలు

**ఆలేరు మార్చి 16 ప్రజా జ్యోతి**

ఆలేరు మండలం నాలుగవ తరగతి స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కోసం మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలు ఈ నెల 17వ తేదీ ఉదయం 8 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆలేరు ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మితెలిపారు.ఈ పోటీలకు 01-09-2017 నుండి 31-08-2018 మధ్య జన్మించిన మూడో తరగతి (2025.2026)లో పూర్తి కాబోతున్న విద్యార్థులు అర్హులని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో బాలికలకు 80 సీట్లు, బాలురకు 80 సీట్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు.



మండల స్థాయిలో నిర్వహించే ఈ ఎంపికలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి ఎంపికలకు పంపిస్తామని చెప్పారు.ఈ సెలెక్షన్ ప్రక్రియలో భాగంగా 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల పరుగుపందెం, 6ఐ10 మీటర్ల షటిల్ రన్, మెడిసిన్ బాల్ పుట్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, హైట్, వెయిట్ వంటి బ్యాటరీ టెస్టుల ఆధారంగా ఎంపికలు నిర్వహిస్తారు.పోటీలలో పాల్గొనదలచిన విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆలేరు ఫిజికల్ డైరెక్టర్ గడసంతల మధుసుధను (మొబైల్: 9000989671) ను సంప్రదించాలని కోరారు.

# దళిత ఎమ్మెల్యే ఇంటిపై దాడి.. ప్రజాస్వామ్యంపై దాడి

**బీజేపీ చర్యలను తీవ్రంగా ఖండించిన తుంగతుర్తి కాంగ్రెస్ నాయకులు**

**తుంగతుర్తి, మార్చి 16,(ప్రజా జ్యోతి):**

దళిత ఎమ్మెల్యే మందుల సామెల్ నివాసంపై బీజేపీ నాయకులు చేసిన దాడిని తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖండించారు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రం లోనీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తుంగతుర్తి పిఏసిఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న మాట్లాడుతూ... గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపొందిన ఒక దళిత మాదిగ సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ఎమ్మెల్యే మందుల సామెల్ పై మతం రంగు అంటగడుతూ ఆయన ఇంటిపై బిజెపి నాయకులు కోడిగుడ్లతో దాడి చేసిన ఘటన ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ఎమ్మెల్యే హిందూ మతాన్ని గాని హిందూ ధర్మాన్ని గాని ఎక్కడ కించపరిచినట్టు మాట్లాడలేదని, కేవలం బ్రాహ్మణులు సంస్కృతంలో దీవించే వాక్యలు అర్థం కాని రీతిలో ఉన్నాయని తన అభిప్రాయాన్ని చెప్పారని అన్నారు. ఆదివారం గాంధీ భవంలో పత్రికా సమావేశం నిర్వహించి బ్రాహ్మణుల మనోభావాలు కించపరిచినట్లుగా అనిపిస్తే దానికి వివరణ కూడా ఇవ్వడం జరిగిందని తాను మాట్లాడిన మాటలు పొరపాటు అనిపిస్తే అపాలజీ చెప్పారని అన్నారు. అయినప్పటికీ కొంతమంది బిజెపి నాయకులు దళిత ప్రజా ప్రతినిధిపై దాడి చేయడం అనేది అత్యంత దుర్మార్గమైన చర్య అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ కారునిపై కక్ష సాధింపు చేస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు.




ప్రజల ఓట్లతో ఎన్నికైన దళిత ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేయడం ప్రజాస్వామ్యాన్ని అవమానపరిచినట్టేనని అన్నారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో శాంతి భద్రతలకు ముప్పుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. దళితులపై జరుగుతున్న దాడులను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని స్పష్టం చేశారు. దళిత నాయకులపై కవ్వింపు చర్యలకు పాల్పడితే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దళిత సంఘాలు అందరూ ఏకమై బిజెపి పార్టీకి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, సర్పంచ్ లు దాసరి రేణుక శ్రీను, మిర్యాల శ్రీను. సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్ కాస్ట్రో, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ జనరల్ సెక్రటరీ వీరబోయిన గంగరాజు యాదవ్, టౌన్ కాంగ్రెస్ నాయకులు బొంకూరి నాగయ్య, మల్లెపాక సుమన్, కొండ పరశురాం, అందె పర్శరామ్, తడక మల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఈ నేల 28న జాతీయ లోక్ అదాలాత్ విజవంతం చేయండి.

**జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ,వి. మాధవి లత**

యాదగిరిగుట్ట, మార్చి 16(ప్రజా జ్యోతి )జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. జయరాజు వారి సూచనలమేరకు, సంస్థ కార్యదర్శి వి. మాధవి లత యాదాద్రి జూనియర్ సివిల్ జడ్జి కోర్టును సందర్శించి బార్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు న్యాయవాదులు, పోలీసు యంత్రాంగముతో యాదాద్రి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు హాలులో సమావేశం ఏర్పాటు చేసి వారితో మాట్లాడుతూ ఈనెల మార్చిలో 28వ తేది శనివారం రోజున నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ లో అధిక కేసుల పరిష్కారానికై తగిన చర్యలు తీసుకోవాలని, యాదాద్రి కోర్టు పరిధిలో అత్యధిక కేసులు పెండింగులో ఉన్నందున అధిక మొత్తములో రాజీ పడదగు కేసులును పరిష్కరించేలా న్యాయవాదులు, పోలీసువారు పూర్తి సహకారం అందచేయాలని, దీనికై పోలీసు యంత్రాంగం ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి రాజీకి ఆమోదయోగ్యమైన అన్ని కేసులలో లోక్ అదాలత్ నోటీసులు అందించేలా చర్యలు తీసుకోవాలని, ప్రి సిట్టింగ్స్ ద్వారా కేసులలోని ఇరుపక్షాల మధ్య రాజి కుదిరించవచ్చని, ఈ వెసులుబాటును కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఈ లోక్ అదాలత్ నిర్వహణపై కోర్టు పరిధిలోని ప్రతీ మారుమూల



గ్రామములో ప్రజలకు సమాచారం అందేలా, వారిని చైతన్య పరిచేవిదంగా తగిన ప్రచారం చేయాలని, ఈ లోక్ అదాలత్ నిర్వహణను నిరంతరం మ రా శ్రీ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. జయరాజు పర్యవేక్షిస్తూ తగిన సూచనలు అందచేస్తున్నారని, ఈ లోక్ అదాలత్ ద్వారా అధిక కేసుల పెండింగును తగ్గించటమే కాకుండా సంఘంలో ప్రజలు స్నేహ పూర్వక వాతారణం పెరుగుతుందని తెలిపి జాతీయ లోక్ అదాలత్ 28.3.2026 వరకు ప్రతీ రోజు కక్షిదారులు తమ కేసులును పరిష్కారం చేసుకునేలా వెసులుబాటు ఉంటుందని తెలిపి కార్యాక్రమములో పాల్గొన్న న్యాయవాదులకు, పోలీసువారికి తగిన సూచనలు చేసారు. ఈ సమావేశములో యాదాద్రి జూనియర్ సివిల్ జడ్జి కె. చండీశ్వరి దేవి, ఎ పి పి ఒ అవినాష్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీహరి, ఉపాధ్యక్షులు పెంట రమేష్, కార్యదర్శి కృష్ణయ్య, న్యాయవాదులు స్వామి, మీడియేషన్ న్యాయవాది రాజిరెడ్డి మరియు ఇతర న్యాయవాదులు , రాజపేట ఎస్. ఐ లింగారెడ్డి, యాదగిరిగుట్ట ఎస్. ఐ లు కృష్ణ స్వామి, లక్ష్మారెడ్డి, ట్రాఫిక్ ఎస్. ఐ. దేవేందర్, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# కొలనుపాకలో ఫైర్ సేఫ్టీ పై అవగాహన

**ఆలేరు మార్చి 16 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99వ రోజుల ప్రజా పాలన లో భాగంగా జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో ఫైర్ సేఫ్టీ మీద స్టేషన్ ఫైర్ ఆఫీసర్ అబ్దుల్ అమిత్ అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మల్లికార్జున్ ,హరీష్ రెడ్డి, మల్లేశం కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పతనం ఖాయం

ఆలేరు మార్చి 16 ప్రజా జ్యోతి



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ పతనం ఖాయమని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు బుల్లెట్ మాధురి మండల పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్ నందగంగేష్ లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి పార్టీ ఆలేరు మండల పట్టణ కమిటీ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆలేరు తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణ సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పటివరకు ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు రైతు రుణమాఫీ పూర్తిగా చేయలేదని రైతు భరోసా ఇవ్వడం లేదని నాణ్యమైన విద్యుత్ను అందించకపోవడంతో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. యువతకు నిరుద్యోగ భృతి ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగ యువత రోడ్డున పడుతున్నారని తెలిపారు. మహిళలకు 2500 రూపాయలు అదేవిధంగా స్కూటీ తులం బంగారం అందిస్తామని ఇప్పటివరకు ఇవ్వలేదు. ఇప్పటివరకు ప్రజలకు ఏ ఒక్క సంక్షేమ పథకాలు అందరం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇల్లు కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన కింద దాదాపు 3 లక్షల రూపాయలు అందిస్తున్నారని మిగిలిన పైసలు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఇళ్ల లబ్ధిదారులకు రాకపోవడం ఇండ్లు మధ్యలోనే ఆగిపోయి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. హైడ్రా, మూసినది సుందరీ కరణ, నిషేధిత ఇండ్ల జాబితా అంటూ పేద ప్రజల ఇండ్లను కుల కొట్టడమే పనిగా పెట్టుకుని కాంగ్రెస్ నాయకులు రాక్షస ఆనందం పొందుతున్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు చేయకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యపరిచి ఉద్యమాలు చేసి కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను అడ్డుకొని గ్రామాల్లో తిరుగనీయమని హెచ్చరించారు. అనంతరం ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిప్యూటీ తహసిల్దార్ ఉపేందర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కమిట్కూరి కృష్ణ జిల్లా కౌన్సిల్ మెంబర్లు భోగ శ్రీనివాస్ వడ్డెమాన్ నరేందర్ కౌన్సిలర్ పాసికంటి సంపత్ మండల పట్టణ ప్రధాన కార్యదర్శులు అమరేందర్ సుంకరి సృజన్ ఏలుగల వెంకటేష్, జిల్లా నాయకులు మాల్ రెడ్డి నరసింహారెడ్డి ఎలగందుల సురేష్ మాధవి చిలు గురి నర్సిరెడ్డి పూల హనుమంతు కంటి శంకర్ వడ్డేపల్లి కిషన్ కళ్లెపు రాజు శాంతి రెడ్డి తెరల రాజేశ్వర్ పెరపు ఆనంద్ కుండే గణేష్ గుర్రపు నరసింహులు బందుల విష్ణు ఐలి సందీప్ పరమని స్వామి కాంగ్రాజు శ్రీనివాస్, గిరిబోయిన పరిషరాములు, ఎలాగందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ





ఆలేరు, మార్చ 16 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని అమ్మనబోలులో రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు రంజాన్ తోఫాను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శీల బాలకృష్ణ సోమవారం పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనితల సూచన మేరకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలందరూ కుల, మతాలకు అతీతంగా సోదరభావంతో మెలగాలని, పండుగలను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. పండుగ సందర్భంగా ఈ కిట్ ను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మామిడాల నరసమ్మ, ఉపసర్పంచ్ కోలా కృష్ణ, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంపంగి వెంకటేష్, సామరామిరెడ్డి, శీల యాదయ్య, బీస నరహరి, ఈరగాని పాండరి, శిగ స్వామి, జక్కుల చిరంజీవి, క్యాసగాళ్ల స్వామి, మాటూరి నరసింహులు, బాణాపురం రవి, బబ్బూరి సత్యనారాయణ, బీస భిక్షపతి, దోగిపర్తి శ్రీనివాస్, పులిగిల్ల నరేందర్, బైరపాక స్వామి, వంగ రమేష్, రేగొండ లక్ష్మీనారాయణ, సంపంగి నరసయ్య, బైరపాక అంజయ్య, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి మారుపేరుగా నిలిచిన నల్గొండ జిల్లా

### మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

### రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి గతం నుండి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

### క్లాక్ టవర్ వద్ద ఉన్న మదీనా మసీదులో ముస్లిం మైనార్టీ సోదరులకు దావత్ -ఏ- ఇఫ్తార్ ను ఏర్పాటు

నల్గొండ మార్చి 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి):





మతసామరస్యానికి మారుపేరుగా నిలిచిన నల్గొండ జిల్లాలో మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని సోమవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ వద్ద ఉన్న మదీనా మసీదులో ముస్లిం మైనార్టీ సోదరులకు దావత్ -ఏ- ఇఫ్తార్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి గతం నుండి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉద్యోగాలలో రిజర్వేషన్లు అమలు చేయడం జరిగిందని, అలాగే తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో పేద మైనార్టీ మహిళలకు టైలరింగ్ లో శిక్షణ ఇవ్వడమే కాకుండా, 150 మందికి కుట్టు మిషన్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. రాబోయే మూడు సంవత్సరాలలో నిరుపేద ముస్లింలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని, ముస్లిం మైనార్టీలకు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పిస్తామని, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో ఏ అవసరం వచ్చినా ముస్లిం మైనారిటీలు మేయర్ లేదా తన దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఆఫీజ్ ఖాన్, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

### మామిడి రామారావు, కౌన్సిలర్

కోదాడ టౌన్, మార్చి16 (ప్రజా జ్యోతి):

కోదాడ :పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం మామిడి రామారావు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ మామిడి రామారావు అన్నారు.సోమవారం పట్టణంలోని కొమరబండ లోని మసీద్ లో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింల కోసం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉప వాస దీక్ష విడిపించారు. సర్వమత సారం ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. కార్యక్రమంలో కొమరబండ మాజీ సర్పంచ్ ఆనంతు సైదయ్య, 9వార్డు కౌన్సిలర్ నరేష్, మత్స్యశాఖ డైరెక్టర్ నాగుల్, బత్తుల కృష్ణ,శీలర్,మునీర్, నానే అబ్దుల్, రఫీ,అబ్దుల్, పాషా,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఖబర్దార్ మతోన్మాద వాదుల్లారా ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

క్యాసగళ్ళ రమేష్ మాదిగ

ఆలేరు, మార్చి 16 ప్రజా జ్యోతి

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ నివాసంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాదిగ యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసగళ్ళ రమేష్ మాదిగ డిమాండ్ చేశారు.



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశాల మేరకు ఈ సమావేశంలో పాల్గొన్న రమేష్ మాదిగ మాట్లాడుతూ, హైదరాబాద్ బోడుప్పల్‌లో ఉన్న ఎమ్మెల్యే మందుల సామెల్ గారి ఇంటిపై, ఆయన అసెంబ్లీకి వెళ్లిన సమయాన్ని గమనించి, కొందరు వ్యక్తులు కోడిగుడ్లు, టమాటాలు, రాళ్లతో దాడి చేసి ఇంట్లో ఉన్న వారిని భయభ్రాంతులకు గురిచేశారని తెలిపారు. ఈ దాడికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మరియు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు నైతిక బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. హిందూ మతం పేరుతో దళితులపై దాడులు చేయడం ఏ గ్రంథంలో ఉందో బండి సంజయ్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణలో రాజకీయ ప్రయోజనాల కోసం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే దళిత సంఘాలు తగిన విధంగా స్పందిస్తాయని హెచ్చరించారు.మందుల సామెల్ గారిపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే బహిరంగ చర్చకు రావాలని సవాలు విసిరారు. 24 గంటల్లో బండి సంజయ్ ఎమ్మెల్యేకు క్షమాపణ చెప్పకపోతే, ఈ ఘటనను దళిత వర్గాల అవమానంగా పరిగణించి ఎమ్మార్పీఎస్ తరఫున కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు.దాడికి పాల్పడిన వ్యక్తులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి, తక్షణమే అరెస్టు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# బిఆర్ఎస్ నాయకురాలు. రాజాపేట గ్రామ పంచాయతీ వార్డ్ సభ్యులు చెల్మిడి రేవతివెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు

రాజాపేట,మార్చ్ 15

(ప్రజాజ్యోతి)రాజాపేట పట్టణంలోని ముస్లిం ల ఆరాధ్య ప్రార్ధన మందిరమైన మాజిదు లో. ముస్లిం లకు పవిత్ర మాసమైనా రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును బిఆర్ఎస్ నాయకురాలు. రాజాపేట గ్రామ సభ్యులు చెల్మిడి రేవతివెంకటేష్



ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎస్ ,తిరుమలేష్ ఎర్ర గోకుల జశ్వంత్. కాకర్ల ఉపేందర్. బెడిదే వీరేశం . గొల్లపల్లి సాయి. ఎండి ఉస్మాన్. ఎండి గోరేమియా. ఎండి తాయబల్లి. మహమ్మద్ మద్దూం . ఎండి జాంగిర్. ఎండి హైమద్. ఎండి కాజా పాల్గొన్నారు.

# కోర్టులో కేసు నడుస్తున్న పోలీసుల వేధింపులు... సంద శ్రవణ్

నల్లగొండ రూరల్ మార్చి 16 (ప్రజా జ్యోతి )




కోర్టులో కేసు నడుస్తున్నప్పటికీ కౌన్సిలింగ్ పేరుతో పోలీసులు భయాందోళనకు గురిచేస్తున్నారని నల్లగొండ మండలం అప్పాజీపేట గ్రామానికి చెందిన సంద శ్రవణ్ ఆరోపించారు. సోమవారం నల్లగొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2022లో మిర్యాలగూడకు చెందిన దాసరి మౌనికతో తనకు వివాహం జరిగిందని ఆరు నెలల పాటు మంచిగానే కాపురం కొనసాగిందని తెలిపారు. నా భార్య సోదరుడైన దాసరి నరేష్ తన అక్కర నిమిత్తం తన వద్ద నుండి ఒక లక్ష పదివేల రూపాయలు అప్పుగా తీసుకున్నాడని అనుకున్న టయానికి నా డబ్బులు నాకు తిరిగి ఇవ్వలేదని ఈ సందర్భంలో తన భార్య పుట్టింటికి వెళ్లిందని డబ్బుల విషయంలో తనకు తన బామ్మర్దికి మధ్య గొడవ జరిగిందని తెలిపారు. కొన్ని రోజుల తర్వాత తన భార్య ను తన దగ్గర పంపించి డబ్బులు ఇస్తామని చెప్పి ఒక 50 మంది తన ఇంటి దగ్గరికి వచ్చి డబ్బులు ఇవ్వకుండా తనపై దాడి చేశారని ఆరోపించారు. ఇట్టి విషయంపై రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ తన ఫిర్యాదును తీసుకోకుండా తననే బెదిరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడికి వెళ్లిన తనకు న్యాయం జరగకపోవడంతో డిజిపి కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. మళ్లీ నన్ను మహిళా పోలీస్ స్టేషన్ పిలిపించి తనను విపరీతంగా కొట్టారని అన్నారు. డీజీపీకి, హెచ్ ఆర్ సి కి ఫిర్యాదు చేసిన తమకు న్యాయం జరగలేదని తెలిపారు. పోలీసుల నుంచి వేధింపులు తాళలేక తనకు తన భార్య నుండి విడాకులు కావాలని కోర్టులో కేసు వేయడం జరిగిందని కోర్టులో కేసు నడుస్తున్నప్పటికీ నల్లగొండ, మిర్యాలగూడ పోలీసులు 498 కేసులు అని చెప్పి భయాందోళనలకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టులో కేసు పెండింగ్లో ఉంటే 498 కేసును ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. తన బామ్మర్దుల నుండి ప్రాణహాని ఉందని తనకు రక్షణ కల్పించాలన్నారు. అదేవిధంగా కౌన్సిలింగ్ ల పేరుతో తనను ఇబ్బందులకు గురి చేస్తున్న పోలీసుల పైన చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ లను కోరారు.

# ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం ఆపాలి

## యుద్ధంతో ప్రపంచ గ్యాస్ సంక్షోభం

## దేశంలో పెరిగిన గ్యాస్ ధరలను తగ్గించాలి

## సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో

సంస్థాన్ నారాయణపురం,



మార్చి 16, (ప్రజాజ్యోతి) : ఇరాక్ పై అమెరికా ఇజ్రాయిల్ దేశాలు చేస్తున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలని సిపిఐ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సోమవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దేశాలు చేస్తున్న దాడులతో గ్యాస్, పెట్రోల్ డీజిల్ ఉత్పత్తి తీవ్రంగా నష్టపోతున్నది అన్నారు. ప్రపంచ దేశాలకు ఆయిల్ కంపెనీ లేగుమతులు నిలిచిపోయి ప్రజలంతా అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలోని అన్ని దేశాల ప్రజలు గ్యాస్ కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మళ్లీ కట్టెల పొయ్యిలే దిక్కుగా మారే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. దేశంలో సామాన్యులకు చిన్నచిన్న హోటల్లు నడుపుకునే వారికి, గురుకుల పాఠశాలలో గ్యాస్ దొరకగా ఇబ్బంది ఏర్పడింది అన్నారు. ఈ యుద్ధంతో నిత్యవసర వస్తువుల ధరలన్నీ ఆకాశాన్నంటుతున్నాయని విమర్శించారు. గ్యాస్ బుక్ చేసుకుందామన్న తీసుకోవడం లేదన్నారు. ప్రధాని మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు సరెండర్ అయ్యారని అందువల్లనే దేశంలో అన్ని ఇబ్బందులు ఏర్పడుతున్నాయి అన్నారు. సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ రాస్తారోకో కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య యాదవ్, జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, నాయకులు తోకల రామ్ రెడ్డి, నల్లవెల్లి ముత్యాలు, శంకరయ్య, సుర్వి నరసింహ, ముత్యాల అంజయ్య, ఈద మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన తహసిల్దార్ ధ్రువ కుమార్

చిలుకూరు మార్చి16:( ప్రజా జ్యోతి )

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కులను సోమవారం తహసిల్దార్ ధ్రువ కుమార్ ఆర్ ఐ శ్వేత,పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం పేద ప్రజలను ఆదుకోవడానికి ప్రతిష్టాత్మక చేపట్టిన కళ్యాణ లక్ష్మి పథకం పేదింటి ఆడపడుచు తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు, మండలంలోని ఏడు కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి సుమారు తొమ్మిది లక్షల రూపాయల చెక్కులను లబ్దిదారులకు అందించారు, ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీత వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ యడవల్లి పుల్లారావు, సీతారాంపురం సర్పంచ్ పులగం లక్ష్మీనారాయణ, పొందూరి రమేష్, సిద్దెల పిచ్చయ్య, మరియు వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు,



# వేప చెట్టు పువ్వు -- ఆరోగ్యానికి అమృతం, ప్రకృతికి వరం

ప్రకృతి మనిషికి అందించిన అమూల్యమైన వరాలలో వేప చెట్టు ఒకటి. ఈ చెట్టులోని ఆకులు, తొక్క, గింజలు మాత్రమే కాదు, వసంతకాలంలో వచ్చే వేప పువ్వులు కూడా అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ వేప పువ్వును ఆరోగ్య రక్షకంగా భావిస్తూ వాడుతున్నారు. మార్చి-- ఏప్రిల్ నెలల్లో వేప చెట్టు పువ్వులు పూస్తాయి. చిన్న చిన్న తెల్లని







పువ్వులతో చెట్టు పరిమళభరితంగా మారుతుంది. ఈ పువ్వులు స్వల్ప చేదు రుచిని కలిగి ఉన్నప్పటికీ, ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

### ఔషధ గుణాలు:

వేప పువ్వులో యాంటీబాక్టీరియల్, యాంటీఫంగల్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. జీర్ణక్రియను మెరుగుపరచడంలో, కడుపు సమస్యలను తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. వేప పువ్వులతో తయారు చేసే పచ్చడి లేదా కషాయం తీసుకుంటే శరీరంలో ఉన్న విషపదార్థాలు బయటకు వెళ్లి రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

### సాంప్రదాయంలో వేప పువ్వు:

ఉగాది పండుగ సందర్భంగా చేసే ఉగాది పచ్చడిలో వేప పువ్వు ముఖ్యమైన పదార్థం. జీవితం లోని చేదు అనుభవాలను కూడా సమానంగా స్వీకరించాలనే సందేశాన్ని ఇది ఇస్తుందని పెద్దలు చెబుతారు.

### పర్యావరణానికి ఉపయోగం:

వేప చెట్టు చుట్టూ గాలి స్వచ్ఛంగా ఉండేలా చేస్తుంది. పువ్వులు తేనెటీగలకు ఆహారం అందించి ప్రకృతి సమతుల్యతను కాపాడుతాయి. గ్రామాల్లో వేప చెట్లను ఎక్కువగా నాటితే పర్యావరణం శుభ్రంగా ఉండటంతో పాటు ప్రజల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

### ముగింపు:

సాధారణంగా కనిపించే వేప పువ్వులో ఇంతటి ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయి. ప్రకృతి ఇచ్చిన ఈ వరాన్ని సంరక్షించుకోవడం, వేప చెట్లను ఎక్కువగా నాటడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలి.

**జర్నలిస్ట్ చింతల నర్సయ్య మోత్కూరు**

# సిసి రోడ్డు నిర్మాణ పనులను శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజు నాయక్



**మఠంపల్లి మార్చి 16 (ప్రజా జ్యోతి)**

మఠంపల్లి మండలంలోని చెన్నాయి పాలెం గ్రామంలో ఉపాధి హామీ నిధులు రూ.10 లక్షలతో రెండవ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజు నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నిలపనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చెన్నాయి పాలెం సర్పంచ్ భూక్యా రవీందర్ నాయక్, చెన్నై పాలెం ఉప సర్పంచ్ బాణోతు రాంబాయి నాగు నాయక్, క్రింది తండ ఉప సర్పంచ్ భూక్యా నాగు నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాలోతు పున్నా నాయక్, వార్డు సభ్యులు భూక్యా గోవర్ధన్ నాయక్, బాణోతు నాగార్జున, బాణోతు క్రాంతి చిన్నా నాయక్, బానోతు బిందు శంకర్ నాయక్, రామచంద్రాపురం తండా మాజీ సర్పంచ్ మాలోతూ భీముడు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాణోతు తులసి రామ్ నాయక్, భూక్యా శ్రీను నాయక్,భూక్యా స్వామి నాయక్,బాణోతు నరసింహ, బాణోతు రాగ్య నాయక్,యూత్ కాంగ్రెస్ నాయకుడు బాణోతు సతీష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**పోలీస్ గ్రీవెన్స్ డే లో 30 ప్రజా సమస్యల ఫిర్యాదులను పరిశీలన**

**పోలీస్ శాఖను ప్రజలకు మరింత చేరువ చెయ్యడమే లక్ష్యం**

**నల్గొండ టౌన్ మార్చ్ 16 (ప్రజా జ్యోతి)**

నల్గొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రజల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సుమారు 30 మంది బాధితులు తమ సమస్యలను జిల్లా ఎస్పీకి ప్రత్యక్షంగా వివరించారు. గ్రీవెన్స్ డే సందర్భంగా భూ వివాదాలు, కుటుంబ తగాదాలు, ఆస్తి తగాదాలు, మరియు సైబర్ క్రైమ్ వంటి వివిధ సమస్యలపై బాధితుల నుంచి వినతులు స్వీకరించి. అనంతరం జిల్లా ఎస్పీ సంబంధిత పోలీస్ అధికారులకు వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.పోలీస్ శాఖను ప్రజలకు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు ఎస్పి తెలిపారు.

# బధిర విద్యార్థులకు అండగా నిలిచిన ఎస్సై అజ్మీరా రమేష్

**మల్లేపల్లి, మార్చి 16, (ప్రజాజ్యోతి):**

మానవత్వం కలిగిన పోలీసు అధికారి గా కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీరా రమేష్ మరోసారి తన దయా హృదయాన్ని చాటుకున్నారు. బధిర విద్యార్థులు తమ అంగవైకల్యాన్ని దాటి ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని ప్రోత్సహిస్తూ ఆయన రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు.తెలంగాణ సోలిడార్ బధిరుల ఆశ్రమ పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థులు గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో జరిగే జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడంతో వారిని ప్రత్యేకంగా అభినందించిన ఎస్సై రమేష్, పోటీలకు వెళ్లే ఖర్చుల కోసం రూ.5,000 అందజేశారు.పోలీసు విధులతో పాటు సామాజిక బాధ్యతను కూడా నిబద్ధతతో నిర్వర్తిస్తున్న ఎస్సై అజ్మీరా రమేష్ చేసిన ఈ సహాయం విద్యార్థులకు మరింత ఉత్సాహాన్ని నింపింది. ఆయన సహృదయతకు పాఠశాల నిర్వాహకులు దార్ల భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సురేష్, వినోద్, శివ, హేము నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# వినియోగదారుల మన్ననలు పొందాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 16(ప్రజాజ్యోతి):వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో నిర్వహకులు బెల్లంకొండ సాయికుమార్ గౌడ్,అనూష ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీవర్షిత జ్యూస్ పాయింట్ ను ప్రారంభించి మాట్లాడారు.నాణ్యమైన సేవలను వినియోగదారుల ఆదరణను పొంది వ్యాపారంలో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా,కౌన్సిలర్లు గుణగంటి హేమ సతీష్ గౌడ్,నామ అరుణ,కాంగ్రెస్ నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, శ్యాం ప్రసాద్, సురేష్ రెడ్డి, పూజిత, వర్షిత, బెల్లంకొండ బిక్షం,బెల్లంకొండ శ్రీనివాస్, వెంకన్న,సైదమ్మ, శ్రీనివాస్ గౌడ్, భిక్షం,అనిల్ గౌడ్, వెంకటేష్, సురేష్,వినయ్, అంజయ్య, ప్రణయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# నేటి ప్రజావాణికి 68 దరఖాస్తులు

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





కలెక్టరేట్ మార్చి 16(ప్రజాజ్యోతి):ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని అన్నారు.వివిధ శాఖలలో చాలా కాలం పెండింగ్ లో ఉన్న ఫిర్యాదులపై శాఖల వారీగా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని పేర్కొన్నారు.రాష్ట్ర స్థాయి ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కలెక్టరేట్ లోని ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలని, అలాగే ప్రతి కార్యాలయంలోని ఫైల్స్ అన్ని సక్రమంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రతి కార్యాలయ సిబ్బంది అటెండెన్స్ తప్పనిసరిగా ఫేస్ రికగ్నేషన్ యాప్ లో నమోదు చేయాలని అన్నారు.కలెక్టరేట్ లోని ప్రతి కార్యాలయం సందర్శిస్తానని, ఫైల్స్ సరిగా లేకపోయినా, శుభ్రంగా ఉండని కార్యాలయాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకి సంబందించి 41 దరఖాస్తులు వచ్చాయని,డిడబ్ల్యుఓకు 4, డిపిఓకు 3, డిఆర్డిఏకు 3, మిగిలిన 17 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని తెలిపారు.వచ్చిన మొత్తం 68 దరఖాస్తులు వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ శిరీష, జిల్లా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, సిపిఓ కిషన్, డిఈఓ అశోక్, సంక్షేమ అధికారులు నర్సింహారావు, నరసింహ,శంకర్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత శక్తి -- సమాజానికి మార్గదర్శి"

**భూదాన్ పోచంపల్లి, మార్చ్ 16 (ప్రజాజ్యోతి):**

యువత ఏ దేశానికైనా భవిష్యత్తు. సమాజం అభివృద్ధి చెందాలంటే యువత సరైన దారిలో నడవాలి. నేటి యువతరం జ్ఞానం, శక్తి, సృజనాత్మకతతో నిండిపోయి ఉంటుంది. ఈ శక్తిని సద్వినియోగం చేసుకుంటే వారు కుటుంబానికి, సమాజానికి, దేశానికి గొప్ప సేవ చేయగలరు. అందుకే యువతరం ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉండాలి. ప్రాచీన కాలం నుంచే యువత సమాజ మార్పుకు ముఖ్య పాత్ర పోషించింది. గొప్ప నాయకులు, శాస్త్రవేత్తలు, సామాజిక సంస్కర్తలు తమ యువ వయసులోనే పెద్ద లక్ష్యాలను పెట్టుకొని దేశానికి సేవ చేశారు. వారి కృషి వల్లే సమాజంలో మంచి మార్పులు వచ్చాయి. అందువల్ల నేటి



యువత కూడా మంచి లక్ష్యాలను ఎంచుకొని జీవితాన్ని సార్థకం చేసుకోవాలి. అయితే నేటి కాలంలో కొంతమంది యువకులు చెడు అలవాట్లకు బానిసలవుతున్నారు. మద్యం, ధూమపానం, మాదకద్రవ్యాలు వంటి వ్యసనాలు యువత జీవితాన్ని నాశనం చేస్తున్నాయి. ఈ వ్యసనాల వల్ల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా కుటుంబానికి కూడా బాధ కలుగుతుంది. అంతేకాకుండా సమాజంలో కూడా చెడు ప్రభావం పడుతుంది. కాబట్టి యువత ఈ చెడు అలవాట్లను దూరంగా ఉంచుకోవాలి. యువత తమ సమయాన్ని చదువు, క్రీడలు, సాంకేతిక విజ్ఞానం, నైపుణ్యాల అభివృద్ధి వంటి మంచి విషయాలపై వినియోగించాలి. అలాగే పెద్దలను గౌరవించడం, సమాజానికి సేవ చేయడం, పర్యావరణాన్ని కాపాడడం వంటి మంచి విలువలను పాటించాలి. మంచి ఆలోచనలు, కష్టపడి పని చేసే నైపుణ్యం, నైతిక విలువలు ఉన్న యువతే నిజమైన ఆదర్శ యువత. ముగింపుగా చెప్పాలంటే యువతరం సమాజానికి వెలుగునిచ్చే దీపంలా ఉండాలి. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి లక్ష్యాలతో ముందుకు సాగితే వారు తమ జీవితాన్ని విజయవంతం చేసుకోవడమే కాకుండా దేశ అభివృద్ధికి కూడా గొప్పగా తోడ్పడగలరు. అందుకే నేటి యువతరం ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉండాలి.



# కళలు సామాజిక మేలుకొలుపులు...!

## కళాకారులను ప్రోత్సహించటం సామాజిక బాధ్యత

## -ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

## ముగిసిన జాతీయ స్థాయి పద్య సాంఘిక నాటిక పోటీలు, నృత్యోత్సవాలు

**మిర్యాలగూడ, మార్చి 16,( ప్రజాజ్యోతి ):**


కళలు సమాజానికి మేలుకొలుపులని, కళాకారులను



ప్రోత్సహించటం సామాజిక బాధ్యత అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక మినీ రవీంద్ర భారతి లో జరిగిన జాతీయ స్థాయి పద్య నాటక,సాంఘిక నాటిక పోటీలు, నృత్యోత్సవాల ముగింపు ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా



సాంస్కృతిక శాఖ, ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ మిర్యాలగూడ, మరియు సాంస్కృతిక కళా కేంద్రం మిర్యాలగూడ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 9వ తారీకు నుండి 15వ తారీకు వరకు నందిని అవార్డ్స్-2026 జాతీయస్థాయి పద్య నాటక సాంఘిక నాటిక పోటీలు, నృత్యోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి కళాకారులు పెద్ద ఎత్తున చేరుకొని ప్రదర్శనలు గావించారు. అత్యుత్తమ ప్రదర్శనతో ప్రతిభ చూపిన వారిని విజేతలగా నిర్ణయించి ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్



మాట్లాడుతూ నృత్యాలు,కళలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చైతన్యాన్ని నింపుతాయని అన్నారు. సమాజంలోని అనేక రుగ్మతలను కళల ద్వారా ప్రజలకు వివరించే అవకాశం ఉంటుంద న్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు, కాంగ్రెస్ నాయకులు చిలుకూరి బాలకృష్ణ, గుడిపాటి నవీన్, మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు తడకమల్ల రామచంద్రరావు, అధ్యక్షుడు పరిమి రామావతారం, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి, కోశాధికారి వెంకట లక్ష్మీనారాయణ శర్మ, సత్యనారాయణ చారి, బాబురావు టంగుటూరి రాజారాం తదితరులు పాల్గొన్నారు.

# సామేల్ ఇంటిపై దాడి అమానుషం

నూతనకల్.. మార్చి 16 (ప్రజాజ్యోతి):



తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఇంటిపై బిజెపి గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాలాల్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు అన్నారు సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ బండి సంజయ్ దళిత సమాజానికి తక్షణమే బే షరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు నిన్న గాంధీభవన్లో మందుల సామేల్ గత సభలో బ్రాహ్మణుల మీద చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇవ్వడం జరిగిందని తెలిపారు దళిత సమాజాన్ని చూస్తే బిజెపి ఓర్వదని మరొకసారి నిరూపిత మైనదని బండి సంజయ్ యావత్ దళిత సమాజానికి క్షమాపణ చెప్పి తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేద కిడ్నీ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

## నాణ్యమైన వైద్య సేవలను అందించాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 16(ప్రజాజ్యోతి)

:సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ చౌరస్తాలో సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన వేద కిడ్నీ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ప్రారంభించారు. హాస్పిటల్ లోని వివిధ ప్రధాన విభాగాలను ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ ప్రారంభించారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో గొప్పదని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలందించాలని అన్నారు.ఆధునిక వైద్య సదుపాయలతో హాస్పటల్ ను ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. అనంతరం మేనేజింగ్ డైరెక్టర్ గుర్రం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ వేద హాస్పిటల్ నందు యూరాలజీ, నెఫ్రాలజీ,డెంటల్, జనరల్ మెడిసిన్, స్పైన్ సర్జరీ, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్ విభాగంలో వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు, వివిధ వార్డుల కౌన్సిలర్లు, నాయకులు,డాక్టర్ ఎంసాయి కుమార్ రెడ్డి, డాక్టర్ ప్రవళిక రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలి

## కలెక్టరేట్ లో వివిధ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 16(ప్రజాజ్యోతి):

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం కలెక్టరేట్ లో సి సెక్షన్,జిల్లా కోశాధికారి కార్యాలయం,జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, ఎస్‌సి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కార్యాలయం, జిల్లా పంచాయతీ అధికారి, హౌసింగ్ కార్యాలయం, తదితర ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేసి కార్యాలయాలు పరిశుభ్రంగా ఉన్నాయా లేవా అని పరిశీలించారు. ఫైల్స్, పిఆర్ రిజిస్టర్, హాజరు పట్టికను పరిశీలించి అన్ని సక్రమంగా ఉన్నాయో లేదో అని తనిఖీ చేశారు.అన్ని కార్యాలయాల ఫైల్స్ సక్రమంగా క్రమ పద్ధతిలో ఉండాలని అన్నారు. కార్యాలయాలు పరిశుభ్రంగా ఎలాంటి చెత్తాచెదారం లేకుండా ఉండాలని, హాజరు, పిఆర్ రిజిస్టర్లు, కార్యాలయాల ఫైల్స్ సక్రమంగా నిర్వహించాలని పేర్కొన్నారు.ప్రతి కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రికార్డుల నిర్వహణ పరిశీలన

## జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



ఆలేరు మార్చి 16 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం లోని కొలనుపాక గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో నిర్వహణ, రికార్డుల నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. సిబ్బంది హాజరు వివరాలను చూసి, గ్రామ ప్రజలకు సమయానికి సేవలు అందించే విధంగా పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఇంటి పన్ను వసూలు చాలా ముఖ్యమని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి పన్ను వసూలును మార్చి 31వ తేదీ లోపు వంద శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గడువులోపు పన్ను వసూలు పూర్తి చేయకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులు సమర్థవంతంగా కొనసాగాలంటే ఆదాయ వనరులు పెరగడం అవసరమని పేర్కొన్నారు.అనంతరం ఆయన నర్సరీలను కూడా సందర్శించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో మొక్కల పెంపకం మరియు వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎక్కువ సంఖ్యలో మొక్కలు పెంచి గ్రామాల్లో నాటే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి రోజు పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. భోజనం రుచికరంగా, పరిశుభ్రంగా ఉందా లేదా అనే విషయాలను స్వయంగా పరిశీలించాలని తెలిపారు. పిల్లలకు పోషకాహారంతో కూడిన భోజనం అందేలా చూడటం చాలా అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యం మరియు చదువు అభివృద్ధికి ఇది ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో యం పి. ఓ కిషన్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సోలార్ విద్యుత్ తో అనేక ప్రయోజనాలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 16 (ప్రజాజ్యోతి)

:సోలార్ విద్యుత్ ను వినియోగించడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని పోర్ట్ ఈవి సోలార్ కంపెనీ సీఈవో మోహన్, డైరెక్టర్ కల్పనాదేవి అన్నారు.సోలార్ ను ఉపయోగించి విద్యుత్ బిల్లును ఆదా చేసుకోవాలని అన్నారు.జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కొత్త మార్కెట్ సమీపంలో సూర్యాపేట డీలర్ భూక్య సంజీవ్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోర్ట్ ఈవి సోలార్ ఆఫీస్ ఓపెనింగ్ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఇంటి పైకప్పు పై సోలార్ రూఫ్‌టాప్ ప్యానెల్స్‌ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా కరెంట్ బిల్లులను ఆదా చేయవచ్చని అన్నారు.పగటిపూట సూర్యరశ్మి నుండి స్వంతంగా విద్యుత్ ఉత్పత్తి చేసుకుంటూ అదనపు శక్తిని గ్రిడ్‌కు విక్రయించి ఆదాయం పొందవచ్చని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం 78000 సబ్సిడీ కూడా ఇస్తుందని తెలిపారు.అలాగే 20 లక్షల రూపాయల ఫ్రీ ఇన్సూరెన్స్ కూడా లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పిడమర్తి కీర్తి లవన్, మాజీ కౌన్సిలర్స్ సుంకరి శ్రీనివాస్, నిమ్మల వెంకన్న, నాయకులు నున్న రవికుమార్, నారాయణ, మస్తాన్ సాయి శ్రీకర్ రెడ్డి లింగయ్య నాయక్, అర్చకులు చిలకమర్రి శ్రీనివాసాచార్యులు, అనిత, కృష్ణ, ప్రసాద్, రవి, నాయక్, మహేష్, సైదులు, భరత్, శ్రీనివాస్, వెంకన్న పాల్గొన్నారు.



# పరాభవ నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 16 (ప్రజాజ్యోతి):తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో పరాభవ నామ సంవత్సర పంచాంగాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వైదిక



బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు మంత్రమూర్తి శంకరమూర్తి, కార్యదర్శి పులి అచ్యుతరామ శర్మల ఆధ్వర్యంలో దూపదీప నైవేద్య అర్చక సంఘ రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, చెర్వుగట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు రామలింగేశ్వర శర్మల చేతుల మీదుగా నూతన పంచాగాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైదిక బ్రాహ్మణ సంఘం సభ్యులు,అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# జిందేశ మదర్ బాబా దర్గా ఉర్సు ఉత్సవాలకు ఆహ్వానం



**ఆలేరు మార్చి 16 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో జిందేశా మదర్ బాబా దర్గా ఉర్సు ఉత్సవాలను మార్చి 20 తేదీన మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహిస్తున్నామని దర్గా నిర్వాహకులు బి బాబు సోమవారం ఒక ప్రకటన లో తెలుపుతూ మండల తాసిల్దార్ ఆంజనేయులు కు ఆహ్వాన పత్రిక అందజేస్తూ మాట్లాడుతూ ఈ ఉత్సవాలకు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ఉపేందర్ మాజీ సర్పంచ్ శ్రీహరి, మాజీ ఉపసర్పంచ్ నరేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు బిక్షపతి, మాజీ వార్డ్ మెంబర్ విజయ్, బుచ్చిపతి తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

భూదాన్ పోచంపల్లి, మార్చ్ 16 (ప్రజాజ్యోతి)

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా జలాల్పూర్‌లోని కస్తూరిబా బాలికల పాఠశాల మరియు మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బాలుర కళాశాల, దేశ్ముఖి విద్యార్థులకు మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ రామకృష్ణ సందర్శించి విద్యార్థులకు ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. క్యాంప్‌లో డాక్టర్ స్వాతి, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ స్వప్న, డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ దీపక్ తదితరులు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పశువులకు ఉచిత టీకాల పంపిణీ.

**నాగారం మార్చి16ప్రజా జ్యోతి.**

గ్రామంలో పశువులలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని నాగారం గ్రామ ఉప సర్పంచ్ వంగూరి అంజి యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి బత్తుల రవి మాట్లాడుతూ రైతులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ప్రాధాన్యతను వివరించారు. గాలికుంటు వ్యాధి పికరోనా వీరిడే ఫ్యామిలీ కి చెందిన ఓ, ఎ , సి, ఎస్ఎటి 1,ఎస్ఎటి2 , ఎ ఎస్ ఐ ఎవైరస్ స్ట్రైన్స్ ద్వారా వ్యాప్తి చెందుతుందని ముఖ్యంగా గాలికుంటు వ్యాధి అనేది గిట్టలు ఉన్న జంతువులలో వస్తుందని తెలిపారు. ఈ వ్యాధి సోకిన పశువు కలుషితం చేసిన మేత, త్రాగునీరు ద్వారా మరియు గాలి ద్వారా ఇతర పశువులకు సంక్రమిస్తుందని అన్నారు. ఈ వ్యాధి సోకిన పశువుల్లో తీవ్రమైన జ్వరం, నోటిలో పుండ్లు,గిట్టల మధ్యన పుండ్లు కావడం, పశువులు కుంటడం,పశువు మేత మేయకపోవడం,పశువు నోటి నుండి చొంగ కారడం మరియు పశువు బరువు తగ్గడం,పాడి పశువులలో పాల ఉత్పత్తి పూర్తిగా తగ్గుతుందని అన్నారు. సూడి పశువులు ఈడు సుకుపోవడం,పశువులు ఎదకు రాకపోవడం, సంవత్సరంలోపు వయసు ఉన్న పశువులలో మరణాలు ఎక్కువగా సంభవించే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ వ్యాధి సోకిన పశువులు చికిత్స చేసిన తర్వాత 10 నుండి 15 రోజులకు వ్యాధి నుండి కోలుకోవడం జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో 25 తెల్ల పశువులు 45 నల్ల పశు



వులకు టీకాలు వేయడం జరిగిందని అన్నారు. పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ద్వారా అందించే ఎఫ్ ఎమ్ డి వ్యాక్సిన్ ను ప్రతి ఆరు నెలలకు ఒకసారి 3నెలల పైబడిన ప్రతి పశువుకు వ్యాక్సినేషన్ చేయించుకోవాలని,ప్రతి 3 నెలల వయస్సు దాటిన తెల్ల మెటమరియు నల్ల పశువులకు ఈ వ్యాధి రాకుండ నివారణ టీకాలు వేయించుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ బత్తుల రవి సూచించారు. ఈ కార్యక్రమంలో నాగారం గ్రామ ఉపసర్పంచ్ వంగూరి యాదవ్ గారు,వార్డు సభ్యులు ఎలుక కృష్ణ ,ఆకారపు మధు, బందారపు ఉపేందర్ ,ఎలుక శ్రీధర్,రైతులు కన్నబోయిన సంపత్,కన్నబోయిన కొమురయ్య,చీమల వెంకన్నలు పాల్గొన్నారు. పశు వైద్య సిబ్బంది పసునూరు జి. వి. ఓ వై నాగరాజు,ఫణిగిరి ఎల్ ఎస్ ఏ టి మురళి,దాసరి నవీన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# సబ్ కలెక్టరేట్ లో ప్రత్యేక ఇఫ్తార్ విందు





**మిర్యాలగూడ,మార్చి 16,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ లో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ముస్లిం అధికారులు, ఉద్యోగులకు ఇఫ్తార్ కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్బంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణి మండలాల వారీగా పంపిణి చేస్తున్నామని, నియోజకవర్గంకు 1,000 జతల దుస్తులు వచ్చాయన్నారు. శాంతి, ప్రేమ, సౌభాతృత్వంతో ప్రాంత దేశ ప్రగతి ముడి పడి ఉందన్నారు. ఇఫ్తార్ సమర్ధవంతంగా నిర్వహించినందుకు అభినందించారు. తొలి సారి సబ్ కలెక్టరేట్ లో ఇఫ్తార్ నిర్వహించడం ఇందుకు సబ్ కలెక్టర్ అభినందనీయులని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఫ్తి మొహమ్మద్ ఇమ్రాన్, మిర్యాలగూడ, మాడ్గులపల్లి తహసీల్దార్లు పి. శ్రీనివాస్, సరోజ పావని, డిప్యూటీ తహసీల్దార్లు చాంద్ పాషా, ప్రవీణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ ఎండి. అబ్బాస్, సబ్ కలెక్టర్ సీసీ ఎండి. అఫ్రోజ్, జూనియర్ అసిస్టెంట్ ఎండి. జమాల్, ఆర్ఐ టీ. రామకృష్ణ, టీఎన్జిఓ అధ్యక్షుడు జానీపాషా, పాత్రికేయులు ఖాజా హామీదుద్దీన్, ఎండి. అస్లాంలు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల జీతాలు చెల్లించండి

**సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి**

నాగార్జున సాగర్ మార్చి 16 ప్రజా జ్యోతి

నందికొండ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు గత ఏడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయించాలని కోరుతూ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం సమర్పించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కార్మికులు వినతి పత్రం అందించారు, ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి ఎండి. సలీం మాట్లాడుతూ నందికొండ మున్సిపాలిటీలోని వివిధ విభాగాల్లో 42 మంది కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. వీరికి గత ఏడు నెలలుగా జీతాలు అందకపోవడంతో కుటుంబ పోషణ భారమై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతాలతో బతుకులీడుస్తున్న కార్మికులకు, ఇన్ని నెలల పాటు వేతనాలు ఆపడం అన్యాయమని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్ చంద్రశేఖర్ సానుకూలంగా స్పందించారు. వేతన బకాయిల అంశంపై వెంటనే నివేదిక సమర్పించాలని, కార్మికులకు చెల్లింపులు జరిగేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో యూనియన్ సహాయ కార్యదర్శులు ఎస్.కె. బషీర్,లక్కపాక రాజు,నందికొండ మున్సిపాలిటీ యూనియన్ అధ్యక్షులు చౌడపల్లి శివ,ఉపాధ్యక్షులు బత్తుల భాస్కర్,కమిటీ సభ్యులు వెంకటమ్మ, సుగుణ,కవిత,రామలక్ష్మి తదితరులు ఉన్నారు.



# రైతుల సమస్యలు పట్టించుకోరా..

### మొక్కజొన్న పంట కొనుగోళ్లలో ప్రభుత్వం జాప్యం

### మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేయాలి..

### తీవ్ర నష్టాల్లో మొక్కజొన్న రైతులు..

### కాంగ్రెస్ సర్కార్‌పై జీవన్‌రెడ్డి ఫైర్

**జగిత్యాల**

అన్నదాతల సమస్యలను పట్టించుకోవడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మొక్కజొన్న పంట కొనుగోళ్లలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని ఆగ్రహించారు. రైతుల పంటకు తగిన ధర దక్కకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. మొక్కజొన్నను మద్దతు ధరకు వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**రైతులతో కలిసి కలెక్టరేట్‌కు భారీ ర్యాలీ..**

జగిత్యాల పట్టణంలో రైతులు ఈరోజు(సోమవారం) పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి జీవన్‌రెడ్డి నాయకత్వం వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన మొక్కజొన్న రైతులు తమ సమస్యలను ప్రభుత్వానికి తెలపడానికి కలెక్టరేట్‌కు తరలివచ్చారు. రైతుల చేతుల్లో ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ తమ ఆందోళన వ్యక్తం చేశారు. ర్యాలీ అనంతరం కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడారు. మొక్కజొన్న పంటకు తగిన ధర ఇవ్వాలని, వెంటనే ప్రభుత్వం కొనుగోళ్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

**కొనుగోళ్లలో జాప్యం చేస్తున్న ప్రభుత్వం..**

మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపుతోందని జీవన్‌రెడ్డి ధ్వజమెత్తారు. రైతులు పంట పండించి మార్కెట్‌కు తీసుకువస్తే ప్రభుత్వం సరైన విధంగా కొనుగోళ్లు చేయడం లేదని ఫైర్ అయ్యారు. కొనుగోళ్లు ఆలస్యం కావడంతో రైతులు మధ్యవర్తుల చేతిలో నష్టపోతున్నారని పేర్కొన్నారు. మార్కెట్లో ధరలు తగ్గిపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల నుంచి మొక్కజొన్నను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

**మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేయాలి..**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో మంచి వ్యవస్థ ఉండేదని జీవన్‌రెడ్డి ప్రస్తావించారు. మార్క్‌ఫెడ్ ద్వారా రైతుల నుంచి మొక్కజొన్నను కొనుగోలు చేసేవారని గుర్తుచేశారు. అలాగే గత పదేళ్లలో కూడా మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు జరిగినట్లు తెలిపారు. అయితే కాంగ్రెస్ సర్కార్‌లో ప్రస్తుతం ఆ విధానం సరిగా అమలు కావట్లేదని విమర్శించారు. ప్రభుత్వం మళ్లీ మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు ప్రారంభిస్తే రైతులకు ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు.

**తీవ్ర నష్టాల్లో మొక్కజొన్న రైతులు..**

జగిత్యాల జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కజొన్న సాగు జరుగుతుందని జీవన్‌రెడ్డి తెలిపారు. అయితే ఈసారి పంటకు సరైన ధర లేకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. పంటను పండించడానికి రైతులు ఎరువులు, విత్తనాలు, నీటి ఖర్చుల కోసం అప్పులు చేసి సాగు చేస్తారని, కానీ మార్కెట్లో ధరలు తక్కువగా ఉండటంతో వారికి పెట్టుబడులు కూడా తిరిగి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోళ్లు ఆలస్యం కావడంతో రైతులు తమ పంటను నిల్వ చేయలేక తక్కువ ధరకు అమ్మాల్సి వస్తోందని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.

**మద్దతు ధర ఇవ్వాలి..**

ప్రభుత్వం మద్దతు ధరకు పంటను కొనుగోలు చేయాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. పండించిన పంటకు కనీస ధర లభించకపోతే రైతన్నలు ఆర్థికంగా కుంగిపోతారని తెలిపారు.

# వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి - ఎంపిడిఓ శేషగిరి శర్మ

## అధికారులు ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశం





**మిర్యాలగూడ, మార్చి 16, ( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మండల వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా అధికారులు ప్రజాప్రతినిధులు ముందస్తు చర్యలు చేపట్టాలని మిర్యాలగూడ ఎంపీడీవో శేషగిరి శర్మ కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి జూలకంటి వెంకట్ రెడ్డి, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సర్పంచులతో రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణ కొరకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ నిధుల నుండి పైపులైను రిపేరు, గేట్ వాల్ రిపేర్ లు, ఓపెన్ టాప్స్ కు ఆన్ ఆఫ్ లో బిగించడం మోటార్ల రిపేర్లు మొదలగునవి చేపట్టుట చేయాలని తెలిపినారు. కొత్త మోటార్లు కొనుగోలుకు అద్దె బోర్లు చెల్లించుట ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల రిపేర్లు మొదలగునవి ప్రతిపాదనలు పంపుటకు సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్లకు సూచించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి అమలు చేయు గ్రామపంచాయతీ భవనాలు వివో భవనాలు సిమెంటు రోడ్లు, అంగన్వాడి భవనాలు, టాయిలెట్స్ ఇంకా ప్రారంభం కాని వాటిని వెంటనే ప్రారంభించాలని సర్పంచ్లకు సూచించారు. 31 మార్చి లోపల వాటిని పూర్తిచేయాలన్నారు. ఉగాది పండుగకు చివరి దశ నిర్మాణంలో ఉన్న ఇండ్లను సామూహిక గృహప్రవేశం చేయుటకు లబ్ధిదారులను ప్రోత్సహించాలని తెలిపినారు. ప్రతి గ్రామంలో 100 శాతం టాక్స్ వసూలు చేయాలని తెలిపినారు అదేవిధంగా వచ్చే సంవత్సరం పన్ను వసూలు డిమాండ్ తయారు చేయాలని తెలిపారు. అన్ని గ్రామాలలో తడి చెత్త పొడి చెత్త ప్రతి ఇంటి నుండి సేకరించి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించి సేంద్రియ ఎరువు తయారు చేయాలని తెలిపారు. ఇంకా మొక్కలు మొలకెత్తని నర్సరీలలో మేలు రకమైన నారు తెచ్చి నాటించి జూన్ నెలలో వనమహోత్సవం కార్యక్రమానికి ఐదారు ఫీట్ల మొక్కలను పెంచి సిద్ధం చేయాలన్నారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు ఆదర్శవంత గ్రామాలు తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు, ఎంపీ ఓ మాతంగి రమేష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ భవాని, పంచాయతీరాజ్ ఏఈ రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న నలుగురు యువకులు అరెస్ట్

### మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం..

### సుమారు 50 వేల విలువగల 2 కిలోల గంజాయి...

### రెండు మోటార్ సైకిళ్లు, నాలుగు స్మార్ట్ మొబైల్ ఫోన్లు స్వాధీనం...

### డిఎస్పీ శివరాం రెడ్డి

### తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిఘా ఉంచాలి

### గంజాయి విక్రయాలు జరిగేతే వెంటనే డయల్ 100 సమాచారం ఇవ్వాలి

### సి ఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి

**నల్గొండ టౌన్ మార్చి 16 (ప్రజా జ్యోతి)**

నల్గొండ పట్టణంలో అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనలో నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని సుమారు 50 వేల విలువగల 2 కిలోల గంజాయి, రెండు మోటార్ సైకిళ్లు, నాలుగు స్మార్ట్ మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నల్లగొండ జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్గొండ డీఎస్పీ కే. శివరాం రెడ్డి పర్యవేక్షణలో పోలీసులు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు. నల్గొండ పట్టణ శివారు ప్రాంతమైన మునుగోడు రోడ్డు గణేష్ నగర్ కాలనీ శ్మశాన వాటిక సమీపంలో కొంతమంది గంజాయి తాగుతూ విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే నల్గొండ వన్ టౌన్ పోలీసులు అక్కడికి చేరుకుని ఆకస్మిక దాడి నిర్వహించారు. దాడిలో హైదరాబాద్‌లోని ధూల్‌పేట్ ప్రాంతం నుండి గంజాయిని అక్రమంగా తెచ్చి చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి స్థానిక యువతకు, విద్యార్థులకు విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులు మహమ్మద్ ఫూర్ఖాన్,కారింగుల ప్రదీప్, వల్కి వినోద్ కుమార్, బైరుగోండ నవీన్ లను పోలీసులు అరెస్టు చేసి నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిఘా ఉంచాలని, ఎక్కడైనా గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కేసును నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుబడించిన నల్గొండ వన్ టౌన్ సి ఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎస్సై లు కే.సతీష్, బి.లచ్చి రెడ్డి మరియు సిబ్బంది లింగరెడ్డి, శ్రీనివాస ప్రసాద్, అంజయ్య, సైదులు లను జిల్లా ఎస్పీ అభినందించారు.

